# మమత

రచన:
శ్రీ ఏ. ఎస్. రామారావు

వాన వెలిసిన తరువాత నీరెండ కాస్తే నా శరీరం ఎందుకో పులకరిస్తుంది. నా మెదడులో ఏవో వూహలు సినిమాల్లో కనిపిస్తాయి. వెనువెంటనే హృదయం ఆరాటపడుతుంది. ఆత్మ గతచరిత్ర పుటల్ని తిరగేస్తుంది.

అవి నా చిన్ననాటి రోజులు, అప్పుడు నాకు ప్రపంచమంటే ఏమిటో తెలియదు. ఆరోజుల్లో సుఖదుఃఖాలంటే అర్థంకూడా తెలియదు. ఎంతసేపు నేనూ, నా ఆటపాటలు బొమ్మల పెళ్లిళ్ల తప్ప.

నేనొక్కర్తెనే కూతుర్ని కావటంచేత, మా యింట్లో వాళ్లంతా నన్నెంతో ఇదిగా చూస్తూండేవారు. నే కోరింది హరిమీద గిరిపడ్డా తీసుకొచ్చి నా కివ్వాల్సిందే. పైగా మానాన్న స్థితిమంతుడూ, డబ్బుతోపాటు గడించిన పలుకుబడివల్లా, వూళ్లో అందరూ నన్నెంతో గౌరవంగా, ముద్దుగా చూసేవారు. బహుశా అలా చూడబడటానికి కారణం వారందరికీ మానాన్న యందుండే భయభక్తులే నేమో ననిపిస్తుంది నాకిప్పుడు. అలాంటి పరిస్థితుల్లో పెరగటంచేత, ఆరోజుల్లో నేనెంతో హుందాగా, ఠీవిగా నడిచేదాన్ని. నాలో 'అహం' పెరుగుతోందని అప్పుడు తెలుసుకోలేకపోయాను.

కాలం ముందుకు పోతున్నకొద్దీ నన్ను నేను తెల్సుకోడానికి బదులు నాలోని అహం పెరిగి గర్వం హెచ్చయింది. మా నాన్నకుండే ఆస్తినిచూసి మరీ విర్రవీగేదాన్ని. ఆ రోజుల్లో మావూళ్లో వాళ్లు నన్నుగురించి చాటుగా చెప్పుకున్న మాటలు నా చెవుల్లో ఇంకా గింగురుమంటునే వున్నాయి. అయినా వాటిని ఆ రోజుల్లో ఖాతరు చేసేదాన్ని కాదు. ఆనాటి నా చర్యల్ని: ప్రతాపాన్ని తల్చుకుంటే నాకిప్పుడు సిగ్గూ, ఏడుపూ కూడా పుటుకొస్తుంటాయి.

అవి నేను ఐదో క్లాసు చదువుతున్న రోజులు. అప్పటికి నాకు ప్రపంచం అంటే ఏమిటో తెల్సు. పాపపుణ్యాలకుండే అర్థం తెల్సు. కాని, నేనొక పనిచేయ సంకల్పించుకుంటే, అది చెడుపనయినా చేసేదాన్ని. అందుకోసం మానాన్న పలుకుబడిని అండగా వుంచుకునేదాన్ని.

నేను చదువుకునే బడిలో నేనంటే అంతా చాలా భయంగా వుండేవారు. వాళ్లంతా అలా వుండటం నాకెంతో సరదాగా వుండేది. అందర్నీ ఏడిపించే దాన్ని. నామీద ఎవరెన్ని ఫిర్యాదులు మాస్టర్లకి చేసినా, మాస్టర్లు నన్నేమీ అనేవారుకారు. వారేమీచేయలేరని నాకు తెల్సు.

కాని. నా క్లాసులోనే చదువుతుండే ప్రసాదు మాత్రం నన్నుచూసి భయపడేవాడు కాదు. పైగా నేనంటే కొరకొర చూసేవాడు, అతడలా చూడటం నాకెంతో సరదాగా వుండేది. అతన్ని కూడా ఏడిపించాలని నేనుచేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. ప్రసాద్ అంటే మిగతా వాళ్లందరికీ ప్రాణం. అది నాకెంతో కష్టమినిపించేది. అది ఈర్ష్యగా మారి అతనిపై ద్వేషాన్ని పెంచింది. ప్రసాదో లేక నేనో స్కూల్లో వుండటం జరగాలనే నిశ్చయం నా మనసులో కలిగింది.

ప్రసాద్ బీదవాడు. బహుశా నాకంటె ఒకటి రెండేళ్లు పెద్ద కావచ్చు. తల్లీ, తండ్రి అతనికి జ్ఞానం రాకముందే గతించటంచేత, వూళ్లోవాళ్లంతా అతన్ని పోషిస్తున్నారు, ప్రసాద్‌కు అందరికంటె ఎక్కువగా సహాయం మానాన్న దగ్గర లభిస్తుండేది. అంచేత అతను నా చెప్పుచేతలలో వుండకపోవటం నాలో పై నిశ్చయాన్ని కల్గించింది.

అవి తొలకరి రోజులు, మా స్కూలుకు ఆనాడు సెలవు. నేను మా పొలానికి వెళ్ళాలనుకున్నాను. సాయంకాలం పెద్ద వర్షం కురిసి వెలిసింది. వర్షం వెలిసాక ఎండ. ఎంతో అందంగా, చల్లగా, హాయిగా వుంది. అమ్మ నాకిచ్చిన తాయిలాలు రుమాల్లో మూట కట్టుకుని, త్రోవంటా తినుకుంటూ పొలానికి బయల్దేరేను. పొలం ప్రక్కనే మాతోట కూడా వుంది. పొలానికి పోవాలంటే తోటలోంచి వెళ్లాలి. కొంతదూరం తోటలో

నుండి నడిచానో, లేదో ఎదురుగా ఒక చెట్టుక్రింద కూర్చుని ప్రసాద్ ఏమో దీర్ఘంగా రాసుకుంటూండడం చూసాను. నా రాకను అతను గమనించలేదు. వెనుక పాటుగా వెళ్లి నిల్చున్నాను. ప్రసాద్ ఏదో ప్రకృతి దృశ్యాన్ని చిత్రిస్తున్నాడు. అదెంతో అందంగా వుంది. అతడొక పెద్ద చిత్రకారుడయే లక్షణాలు నాకా బొమ్మలో కన్పించాయి. నాలో అనాలోచితంగా ఏర్పడిన ఈ భావం నన్ను శూలంతో ఎవరో పొడిచినటయింది. నా మనసులో ఏదో తుఫాను రేగి, అదివరకటి ద్వేషాన్ని గుర్తుకు తెచ్చింది.

తలవని తలంపుగా దొరికిన అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలనుకున్నాను. వెంటనే ప్రసాద్ చేతిలోనున్న కాయితాన్ని లాగేసాను. "ఎవరది?" అంటూ వెనుతిరిగి చూసేడు. నన్ను, నా చర్యనీ చూసి అతని ముఖం ఎర్రబడింది. నేనంటే ఇష్టంలేనట్లు ముఖం దించేసుకున్నాడు. అతని ప్రవర్తన నాకు కష్టమనిపించింది. వెంటనే అడిగాను "నేను చెప్పినట్లు నడుచుకుంటాడో, లేదోనని."

"తను ఒక మనిషేనని, తనకీ మనిషిగా బ్రతకడం తెల్సునని" అన్నాడు. డబ్బున్నవాడికి దాసోహం అయే స్థితికి దిగిజారవల్సిన గతి పట్టలేదన్నాడు. మనిషికి మంచీ, మర్యాద, సమరసభావం కావాలంటూ నీతి వాక్యాలు పలికాడు.

అతని మాటలు నన్ను మరీ వెర్రెత్తించాయి. ఆ వుద్రేకంలో ప్రసాదుచెంప ఛేదేలుమంది. ప్రసాదు నాపై చెయ్యెత్తేడు. కాని, ఏమాలోచించాడో, చెయ్యితోపాటు ముఖం దించేసుకున్నాడు. కాని నాలో ద్వేషం చల్లారలేదు. గట్టిగా "నాన్నా!" అంటూ అరచేను. పొలం


Tel, "SANTHA" TIRUCHY Phone : 724 Factory : TIRUCHY



ఒరిజినల్

శాంతా వజ్రములు

(రిజిస్టర్డు నెం. 7493)

రాయల్ స్టార్ వజ్రములు

(రిజిస్టర్డు నెం. 7494)

V. P. N,

Prop : V. P. నరసిమ్మలు నాయుడు

షరాపు వ్యాపారం

పెద్ద బజారు :: తిరుచిరాపళ్ళి-8.

వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనించబడును.

గ్గరున్న మానాన్న: కొందరు పనివాళ్లూ నా అరుపు విని పరుగెత్తు కొచ్చేరు.

వాళ్లు రావడంతోనే ఏడుస్తూ మానాన్న దగ్గరకు పోయి వంటరిగా వస్తున్న నన్ను ప్రసాదు వెంబడించి, తోటలో అల్లర చేయ్యబోయాడని ఫిర్యాదు చేసేను. దాంతో మానాన్నకు ఎక్కడలేని కోపం ముంచుకొచ్చింది. చేతిలోనున్న కర్రతో ప్రసాద్ ఎముకలు విరగ్గొట్టాడు. కాని ప్రసాద్‌లో ఏ విధమైన మార్పు కలగలేదు. ఎప్పటి వలె గాయపడ్డ హృదయంతో, మానాన్న కొడుతున్న దెబ్బలన్నింటిని సహించేడు. మొదట్లో నా కానందం కలిగినా, తరువాత అన్యాయంగా అతణ్ణి కొట్టించినందుకు బాధపడ్డాను.

ఈ సంఘటన నా కారాత్రి నిద్రించనివ్వలేదు. నేను చేసిన పని నాకే చాలా అసహ్యమనిపించింది. ఎంతో మధనపడ్డాను. నాలో నేనే ఏడ్చుకున్నాను. మర్నాడు స్కూలుకువెళ్లి ప్రసాద్‌ను క్షమించమని కోరాలను కున్నాను. బహుశా ఈ సంఘటనే నా జీవితానికి సరి యైన మార్గాన్ని చూపి వుంటుంది.

మరునాడుదయాన అందరికంటె ముందుగా బడికి వెళ్లేను. అలా వెళ్లటం నాకదే మొదటిసారి. స్కూల్లో వుండాల్సిన ప్రసాద్ అక్కడ లేకపోవటంతో నాకు ఆతృత హెచ్చయింది. ఒక్కొక్కరే బడికి వస్తున్నారు. కాని, వారిలో ఏక్కడా ప్రసాద్ కనిపించలేదు. ప్రసాద్ బడికి రాకపోవటంతో స్కూలు పిల్లల్లోను; ఉపాధ్యాయు ల్లోనూ సంచలనం కలిగించింది. దాంతో నాలో ఏదో వ్యక్తంచెయ్యలేని భయయూ, అనుమానమూ పట్టుకు పీకేయి. ప్రసాద్ కోసం అందరూ కొన్నిదినాలు వెది కారు, ఫలితం కనిపించక పోయేసరికి వూళ్లో కలవరం బయల్దేరింది. ప్రసాద్‌కోసం నా హృదయం ఆరాటపడ సాగింది. అనుకోకుండా అతనిపై నాకొక ప్రత్యేకమైన అభిమానం కలిగింది. ఆనాటినుంచే నా హృదయంలో ప్రసాద్‌కు వున్నతస్థానం ఏర్పరచానని చెప్పవల్సి వుంటుందేమో !

ప్రసాద్ కనిపించక పోయినందుకు ఎవరికీ ఆశ్చ ర్యం కలుగకపోయినా, ఎవరూ, ఎప్పుడూ వూహించ నటువంటి మార్పు నాలో ఒక్కసారిగా వచ్చినందుకు ఆశ్చర్యపడని వారు లేరనే చెప్పాలి. అందుకు కారణం బహుశా నాకు తప్ప వేరొకరికి తెలిసివుండదు.

♦ ♦ ♦

కొన్ని సంవత్సరాలు కాలచక్రవేగంలో గతించి పోయేయి. అవి నేను మెడిసిన్ చదువుతున్న రోజులు. మద్రాసులో నా జీవితం క్రొత్తపుంత ద్రొక్కింది. కాలేజీ, లేబరేటరీ, ఆసుపత్రి డ్యూటీలు; హాస్టలు-ఇలా నా జీవితం యాంత్రికమై పోయింది. తీరకన్నది దొరి కేది కాదు, ఒకవేళ దొరికినా, ఏకాంతాన్నే వాంఛించే దాన్ని. ఒక్కత్తెను కూర్చొని పత్రికలు చదువుకునే దాన్ని. నా తరహాను; నా స్వభావాలను చాలామంది విమర్శిస్తూండేవారు. కాని, ఏ సమాధానం ఇచ్చేదాన్ని కాదు.

అప్పుడప్పుడు పత్రికల్లో ప్రచురింపబడుతున్న వర్మ చిత్రాల్ని చూస్తుండేదాన్ని. ఆ చిత్రాల్లో మావూరు పరి సరాలు; ప్రజల పద్ధతులు తీర్చిదిద్దినట్లు ప్రతిబింబించేవి. కొన్నికొన్ని చిత్రాల్లో నా ప్రతిరూపం కనిపించటం కద్దు. బహుశా ఆ ప్రసాద్, ఈ వర్మ ఇద్దరూ ఒకరేమోనని పించేది అప్పుడప్పుడు. రానురాను ఆ చిత్రాలంటే వెర్రెత్తిపోయేదాన్ని. వర్మంటే ఆదోవిధమైన అభిమానం ఏర్పడింది నాలో.

ఒకరోజు ఉదయాన పత్రికలన్నీ వర్మ అంతర్జాతీయ చిత్రకళాప్రదర్శనంలో బహుమతి పొందినాడన్న వార్తను ప్రముఖంగా ప్రకటించాయి. వర్మను ఎంతగానో పొగిడి వ్రాసేయి. నా అభిమాన చిత్రకారునికి అంతటి గౌరవం లభించటంతో వుప్పొంగిపోయాను, ఆనాటినుంచి వర్మను చూడాలనే కుతూహలం నాలో ఎక్కువైంది.

ఆరోజు మా కళాశాల వార్షికోత్సవం. ఆ నాడు వర్మగారికి సన్మానం జరపటానికి నిశ్చయించింది మా విద్యార్థి సంఘం. ఆరోజు నా ఆనందానికి హద్దులేక పోయింది.

సాయంకాలం మూడుగంటలయింది. బాగా డ్రెస్ వేసుకున్నాను. ఆటోగ్రాఫ్ పుస్తకం చేతిసంచిలో

DEPENDABLE PLACE
For DELIGHTFUL
DRESS GOODS

BENARES,
BANGALORE,
BENGAL, etc. SAREES
SILKS of EVERY STYLE HANDLOOM
COTTON SAREES, DHOTIES and
other Clothing materials.

ALL OF THE HIGHEST QUALITY

**S. R. B. Kuppuswamy Iyer & Son.**

(Formerly:—S. R. BALUSWAMY IYER & SONS)

**230, East Marret Street. Madurai.** •Phone: 36

**117, Nyneappa Naick Street, P. T. Madras.** •Phone: 3506

వేసుకు బయల్దేరే సమయానికి నల్లటి మబ్బులు సూర్యుణ్ణి కప్పేసేయి. పెద్దగాలితో హోరున వర్షం కురవసాగింది. మా కార్యక్రమానికి ఆటంకం కలుగుతున్నందుకు చాలా భాధపడ్డాను. ప్రకృతిని దూషించుకున్నాను. కాని, ఒక గంటలోనే వర్షం వెలసి, నిర్మలమైన ఆకాశంలో సూర్యుడు కన్పించాడు. పశ్చిమాద్రికిపోతూ. అదే నీ రెండ. ఆనాటి దృశ్యమంతా తిరిగి మనసులో మెదిలింది. కాని, లెఖ్ఖచెయ్యకుండా బయల్దేరాను సభాస్థలికి.

అదే నేను వర్మరాగిని తొలిసారిగా చూడటం. ఆ పొడుగాటి గడ్డాలు! బొద్దుగా పెరిగిన మీసాలు, అతని పెదవుల్లోంచి వచ్చే చిరునవ్వుల్ని దాచేస్తున్నాయి. కళ్ల దేన్ని గురించో ఆశతో చూస్తున్నట్లున్నాయి. అలాంటి వ్యక్తిని నేనెక్కడో చూచినట్లు జ్ఞాపకం. కాని, ప్రసాద్ రూపానికి, ఇతనికి ఎంతో వ్యత్యాసం కనిపించిందినాకు, వయస్సుకూడా ఏమంత ఎక్కువ కాదు.

కార్యక్రమం పూర్తవగానే ఆయన్ని వెళ్లికల్సుకున్నాను. మొదట్లో ఆయన నన్ను చూసి ఆశ్చర్యపోవటం గమనించాను. తరువాత ఆయనతో సంభాషించిన తరువాత నాగమనిక కేవలం అనుమానమని ధృడపర్చుకున్నాను. నాతో మాట్లాడినంతసేపూ హృదయాన్ని విప్పి మాట్లాడేరు. చిత్రలేఖనం నేర్చుకోవాలనే కోర్కెను ఆయనకు విన్నవించాను. అందుకాయన అభ్యంతర పెట్టలేదుకూడా.

ఆనాటినుంచి రోజూ ఆయనింటికి వెళ్తూండే దాన్ని. ఎంతో ప్రేమతో, ఆదరంతో, చిత్రలేఖనం నేర్పేవారు. ఆయనతో మాట్లాడుతున్నప్పుడు నన్ను నేను మర్చిపోయే దాన్ని. ఆయనకి కవిత్వం! సంగీతం కూడా తెల్సునని తెల్సుకోవటానికి అట్టే కాలం పట్టలేదు. ఒకే వ్యక్తిలో ఇన్ని శక్తులు సమకూరడం నాకాశ్చర్యాన్ని కల్గించింది. ఇంత చిన్నవయస్సులో ప్రపంచాన్ని క్షుణ్ణంగా అర్థం

చేసుకోగలిగిన ఆయన మేధాశక్తికి విస్తుపోయాను. ఆయన గురించి తెల్సుకోవటానికి సకల విధాలా ప్రయత్నించాను. కాని పరాజయం పొందక తప్పిందికాదు. అతని మాటల్లో ఏవో నిగూఢ రహస్యాలుంటూన్నాయని అనుమానం వుంటుండేది. ఆయనే ప్రసాదేమో ననుకునే సమయాలుకూడా లేకపోలేదు.

నా మెడిసీను కోర్సుపూర్తవటం, తెనాలి ఆస్పత్రిలో డాక్టరు వుద్యోగం దొరకటం అనతి కాలంలోనే జరిగాయి. నేను తెనాలి వచ్చాక కూడా వర్మగారికి నాకూ వుత్తరప్రత్యుత్తరాలు నడుస్తుండేవి. వీలు చిక్కినప్పుడల్లా వర్మగారిని కల్సుకునేదాన్ని.

♦ ♦ ♦

రోజులు, నెలలు దొర్లుతున్నాయి.

ఒక రోజున రాత్రంతా కుండ పోతగా వర్షం పడుతూ, విపరీతంగా చలిగాలి వీచసాగింది. తలుపులన్నీ వేసి, ప్రక్కమీద చేరేను. నిద్రపట్టలేదు. లైటువేసి, ఫ్లాస్కులోని హార్లిక్సు తీసుకు త్రాగాను. రేడియో ట్యూనుచేసి, మెల్లగా పాశ్చాత్య సంగీతాన్ని పెట్టాను. నేను సంపాదించిన వర్మగారి చిత్రాలను; స్వయంగా నేను గీసిన చిత్రాలను తిరిగేస్తూ కూర్చున్నా. ఆయన గీసిన చిత్రాలు నన్ను; నా గత జీవితాన్ని జ్ఞాపకం చేస్తున్నట్లనిపించాయి. నాలో-నా చిన్ననాటి జీవితం; ప్రసాద్‌ని మా నాన్న కొట్టడం; నా మెడిసిన్ చదువు; ఎదురుగా ప్రసాద్; వర్మలు నిలిచినట్లయింది. ఎవరు ఎవరో? లేక ఇద్దరూ ఒకటో? తేల్చుకోలేకపోయేను. అర్థంలేని అవస్థ పడ్డాను. పిచ్చి పిచ్చి ఆలోచనలతో బుర్ర పాడు చేసుకో దలచలేక చిత్రాలన్ని కట్టకట్టి పడేసాను. లైటు ఆర్పేసి నిద్రపోవటానికి ప్రయత్నించసాగాను. ఎప్పుడు నిద్ర పట్టిందో నాకే తెలియదు.

టెలిఫోను మ్రోగటంతో తెలివి వచ్చింది. రిసీవరు ఎత్తేసరికి పిడుగులాంటి వార్తవచ్చిపడింది. తెనాలి సెక్షనులో మద్రాసు మెయిలుకు ఏక్సిడెంటని, వెంటనే బయల్దేరవల్సిందని వార్త.

సరంజామా తొందరగా సర్దుకుని హుటాహుటీని బయల్దేరేను, ఏక్సిడెంటు ఏమంత సామాన్యమైంది కాదు. కొంతమంది అక్కడికక్కడే చనిపోయినా, చాలామందికి తీవ్రమైన గాయాలుతగిలి చావు బ్రతుకుల మధ్యలో వ్రేలాడుతున్నారు.

ఆ రాత్రి హోరునకురుస్తున్న వర్షంలో నేనూ, మరి కొంతమంది డాక్టర్లూ కలిసి క్షతగాత్రులందరికీ చికిత్స చేసి ఇల్లు చేరుకునేసరికి తెలతెలవారింది.

కాలకృత్యాలు పూర్తిచేసుకుని కాఫీ త్రాగి మరొక సారి క్షతగాత్రుల్ని చూడటానికని ఆసుపత్రికి బయల్దేరేను. వర్షం వెలిసింది. నిర్మలాకాశంలో అరుణుడు దయస్తున్నాడు. చల్లనైన అరుణారుణ కిరణాలు, ఎంతో అందంగా, అహ్లాదకరంగా వున్నాయి.

ఒక్కొక్కర్నే చూసుకుంటూ వస్తూన్నాను. ఒక బెడ్ మీద మూలుగుతున్న ఒకమనిషిని చూసేను, నా కళ్లను నేనే నమ్మలేకపోయాను. నా కాళ్లు తడబడ్డాయి. నా గుండెలు కొట్టుకున్నాయి. అతనే వర్మ. ఆయన కూడా ఆ ప్రమాదంలో చిక్కుకున్నారు.

ఆయన శరీరం సలసలా కాగిపోతోంది. బాధతో మూలుగుతున్నారు. బాధోపశమనానికి ఒక ఇంజక్షనిచ్చాను. కొంతసేపయిన తరువాత ఆయన్ని పలకరించాను. ఆయన నాముఖంలోకిచూస్తూ బాధగా 'నువ్వేనా' అనడగేరు, ఆ అడగటంలో నాకు ఏవో రెండు అర్థాలు స్ఫురించేయి. 'ఆఁ నేనేనండి' సమాధానం ఇచ్చాను. ఆయన మరి మాట్లాడలేదు. కాస్త జాగ్రత్తగా కనిపెట్టి వుండమని ఒక నర్సుతోచెప్పి, మిగతా వార్డులన్నీ చూడటానికి వెళ్లేను. తిరిగి యింటికి వచ్చేసరికి పన్నెండు గంటలయింది.

అంతలోనే ఆకాశాన్ని నల్లగా, దట్టంగా మబ్బులు అల్లుకున్నాయి. సూర్యుడు మబ్బులు చాటైపోయేడు. రొజ్జగాలి వీయసాగింది. వాతావరణం ఏమంత వుత్సాహంగాలేదు. భోజనంకూడా చేద్దామనిపించలేదు. కాఫీ త్రాగి పడుక్కున్నాను,

సాయంకాలమైంది. ఆసుపత్రికి వెళ్లాలనే వుద్దేశంతో 'రెడీ' అయేను. కాని అంతలోనే 'వెంటనేరమ్మని' నర్సు కబురుచేసింది.

హుటా హుటిని ఆసుపత్రికెళ్లాను, అయనెంతో, బాధగా మూల్గుతూ కూర్చోమని సంజ్ఞ చేశారు. ఆయన ప్రక్కనే కూర్చున్నాను. ఆయన ఏదో మాట్లాడటానికి ప్రయత్నం చేయసాగేరు. నేనెన్నిసార్లు వారించినా ఆయన వినిపించుకోలేదు,


ఆయన జేబులోంచి ఒక కాగితం తీసి నా చేతికిచ్చేరు. దానితో పాటు తాళం చెవులుకూడా ఇచ్చేరు. నా చేతి ని తన చేతిలోకి తీసుకున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఆయన హృదయంలోని కోరికను బాధతో చెప్పుకున్నారు. తన ఇంటిలో, తను గడించిన ఆస్థితో ఒక చిత్రకళానిలయాన్ని స్థాపించాలట. అందుకు నేను అధ్వర్యం వహించాలట. ఆదే అతని తుది కోర్కెయనీ; తప్పక నేనే తీర్చాలని నా చేత ఒప్పించి, చేతిలో చేయి వేయించుకున్నారు. ఆయనలా మాట్లాడుతూ వుంటే నా గుండె తరుక్కుపోయింది. నా కళ్లనుండి అశ్రుకణాలు రాలినయి. నాకళ్ల తుడుస్తూ, నాకు ధైర్యాన్ని కల్గించటానికి చెప్పిన మాటలు ఎన్నటికీ మరుపురానివి. ఆఖరిసారిగా నా చిరునవ్వును చూస్తానని, పట్టుపట్టి నవ్వించారు.

నేను నవ్వేసరికి అతన కళ్లలో ఏదో జ్యోతి ప్రకాశించినట్లయింది. అస్పష్టగా ఏదో మాట్లాడుతున్నారు తనలో పూర్తిగా వినే అవకాశం, అదృష్టం కలగలేదు. ఆయన మాటల్లో నాకు జ్ఞాపకమున్నవి.

ఆ నాడు ద్వేషంతో, గర్వంతో ఎర్రగా వున్న నీ ముఖంలోని సౌందర్యానికీ, ఈ నాడు మనిషిగా జీవితపు విలువల్ని తెల్సుకున్న నీ నిర్మల హృదయ సౌందర్యానికీ ఎక్కడా పోలికలేదు. ఆ నాడు, నీవు తప్పుమార్గాన్ని త్రొక్కకపోతే నేనీ స్థితికి చేరుకునే వాణ్ణికానేమో. పైగా నీమీద ఇంత పెద్ద భారంపెడుతున్నాను. నీ హృదయాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నాను. నా కొర్కె నెరవేరుస్తావనే నా నమ్మకం. నీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియటంలేదు. ఈ జన్మలో సాధ్యపడదు. భగవంతుడనుగ్రహిస్తే పై జన్మలో.........'

మరి మాటలు వినిపించలేము. కళ్లలోని జ్యోతి ఆరిపోయింది. ప్రసాద్! నువ్వేనా అంటూ గట్టిగా పిల్చి ఏమేమో మాట్లాడబోయేను. కాని, నా పిలుపు ప్రసాద్‌కు వినిపించలేదు. అప్పటి కప్పుడే అతని ఆత్మ ఎన్ని యోజనాలు పయనించిందో, ఏమో?!

ఎల్లప్పుడూ
మేలైన తిరుపూరు గణేశ్ నిట్టింగ్ కంపెనీ బనియన్లనే వాడండి !!




నాణ్యతకు, శుభ్రతకు, చిరకాలపు శ్రేష్టతకు పేరొందినది.
ఇండియాలో తయారైనది.
శ్రీ గణేశ్ నిట్టింగ్ కంపెనీ.,
పోస్టుబాక్సు నెం. 43, తిరుపూరు.